## అభివృద్ధిలో భాగస్వాములు అయ్యేందుకే బీఆర్ఎస్‌లోకి..

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి
- బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీకి చెందిన యరగండ్లపల్లి వార్డు సభ్యులు



ఎమ్మెల్యేతో బీఆర్ఎస్‌లో చేరిన యరగండ్లపల్లి బీజేపీ నాయకులు, బీఆర్ఎస్ నాయకులు

మర్రిగూడ, నవంబర్ 8 : రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాలయ్యేందుకే వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని యరగండ్లపల్లి పంచాయతీ వార్డు సభ్యులు, బీజేపీ నాయకులు నిమ్మరాజు రమేష్, స్వామి బుధవారం బీఆర్ఎస్‌లో చేరారు. హైదరాబాద్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయన్నారు. విపక్ష పార్టీల నాయకులు చెప్పే మాయమాటలను మునుగోడు ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. బీఆర్ఎస్‌తోనే మునుగోడు సర్వతోముఖాభివృద్ధి సాధ్యమన్నారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కాకులవరం లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పీసీసీ డైరెక్టర్ పులిమామిడి తేజశ్రీనర్సింహారెడ్డి, నాయకులు నక్కనగోని స్వామి, ఏడుదొడ్ల కృష్ణారెడ్డి, వల్లంల శ్రీశైలం, తొడేటి వెంకటేశ్, బచ్చనగోని లింగం, వెంకటేశ్ పాల్గొన్నారు.

## నేడు బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల నామినేషన్



ఎమ్మెల్యే కూసుకుంట్ల తరఫున నామినేషన్ దాఖలు చేస్తున్న వెంకట్‌రెడ్డి

చండూరు, నవంబర్ 8 : అసెంబ్లీ ఎన్నికల్లో మునుగోడు నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గురువారం నామినేషన్ దాఖలు చేయనున్నారు. మొదటగా మండలంలోని ప్రసిద్ధి చెందిన తుమ్మలపల్లి రామలింగేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. తర్వాత బంగారుగడ్డ నుంచి చండూరు పట్టణం వరకు భారీ ర్యాలీతో తరలివచ్చి నామినేషన్ దాఖలు చేయనున్నారు. బుధవారం మొత్తం 14 నామినేషన్లు దాఖలు కాగా, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి తరఫున బీఆర్ఎస్ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు గుర్రం వెంకట్‌రెడ్డి, నాయకులు ఒక సెట్ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు.

### కూసుకుంట్ల నామినేషన్‌కు వేలాదిగా తరలిరావాలి

చండూరు : మునుగోడు నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి మండలానికి చెందిన బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని పార్టీ మండలాధ్యక్షుడు బొమ్మరబోయిన వెంకన్న పిలుపునిచ్చారు. బుధవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన బూత్ ఇన్‌చార్జీలు, పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మునుగోడు అభివృద్ధిని కోరుకునే ప్రతి ఒక్కరూ బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు గుర్రం వెంకటరెడ్డి, యువజన విభాగం మండలాధ్యక్షుడు వుజ్జిని అనిల్ రావ్, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు పెండ్యాల గీత, మండల ఉపాధ్యక్షులు కురిపాటి సుదర్శన్, సరికొండ ముత్యాలు, జక్కల రవీందర్, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు మొరిగే ఎర్రన్న, నల్ల లింగయ్య, నందికొండ నర్సిరెడ్డి, ఎంపీటీసీ పెందోట వెంకటమ్మా వెంకటయ్య పాల్గొన్నారు

### స్వచ్ఛందంగా తరలి రావాలి : కైలాసం

గట్టుప్పల్, నవంబర్ 8 : బీఆర్ఎస్ మునుగోడు ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గురువారం నామినేషన్ వేయనున్నారని, కార్యక్రమానికి వేలాదిగా తరలిరావాలని పార్టీ మండల కన్వీనర్ ఇడెం కైలాసం పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. కూసుకుంట్ల నామినేషన్ సందర్భంగా చండూర్‌లో వేలాది మందితో ర్యాలీ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు స్వచ్ఛందగా తరలి రావాలని కోరారు. ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయ్యాలని కోరారు. ఆయన వెట శేరుగూడెం సర్పంచ్ పంకర్ల పద్మానర్సింహ, గట్టుప్పల్ మాజీ సర్పంచ్ పోరెడ్డి ముత్తిరెడ్డి, నాయకులు చెరుపల్లి రమేశ్ నేత, ఖమ్మం రాజశేఖర్ పాల్గొన్నారు.

## నాంపల్లిలో పోలీస్ కవాతు

నాంపల్లి, నవంబర్ 8 : మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం కేంద్ర బలగాలు, స్థానిక పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్ఐ లచ్చిరెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలన్నారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.



కవాతు నిర్వహిస్తున్న భద్రతా బలగాలు



చౌటుప్పల్‌లో ప్రచారం నిర్వహిస్తున్న గ్రంథాలయ చైర్మన్ మల్లేశంగౌడ్



సంస్థాన్ నారాయణపురం : సమావేశంలో మాట్లాడుతున్న మన్నె ఇంద్రసేనారెడ్డి

# మునుగోడు అభివృద్ధికి బీఆర్ఎస్‌ను గెలిపించాలి

- బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

చౌటుప్పల్, నవంబర్ 8 : మునుగోడు నియోజకవర్గం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందేందుకు రాబోయే ఎన్నికల్లో ప్రజలందరూ కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రంథాలయ చైర్మన్ ఉడుగు మల్లేశంగౌడ్ పిలుపునిచ్చారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని 30, 34వ పోలింగ్ బూత్‌ల పరిధిలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓటు అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు గోశిక నర్సింహ, సుర్వి బాలరాజుగౌడ్, చాంద్ పాషా, మలిగే బాలకృష్ణ, ఖదీర్, బడుగు నర్సింహ, ఎండీ హాజిబాబా, గునమోని జానీ యాదవ్ పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేయలి

సంస్థాన్‌నారాయణపురం, నవంబర్ 8 : అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ మునుగోడు అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పని చేయాలని చండూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మన్నె ఇంద్రసేనారెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని జనగాం గ్రామంలో బుధవారం నిర్వహించిన బీఆర్ఎస్ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించాలని సూచించారు. ముచ్చటగా మూడో సారి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని గెలిపించి సీఎం కేసీఆర్‌కు కానుకగా అందించాలని పిలపుపునిచ్చారు. సమావేశంలో పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు తిరుమలేశ్, ఎంపీటీసీ గడ్డం పెంటమ్మ, నాయకులు బెల్లంకొండ నరసింహ, గడ్డం అంజయ్య, గడ్డం నరేశ్, ఏసు, శ్రీను, కృష్ణ, యాదయ్య, మదార్, జాని కార్యకర్తలు పాల్గొన్నారు.

### ప్రజల మనిషి ఎమ్మెల్యే కూసుకుంట్ల

మర్రిగూడ : ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ప్రజల మనిషి అని ఎంపీటీసీ ఊరిపక్క సరితా నగేశ్, మాజీ సర్పంచ్ చెర్కు లింగంగౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని మేటిచందాపురంలో ఎమ్మెల్యే కూసుకుంట్లను గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నారన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఐతగోని అశోక్‌గౌడ్, సోషల్ మీడియా కన్వీనర్ గణేశ్, నాయకులు ఏరుకొండ లింగస్వామి, అబ్బయ్య, రఘు, దొడ్డి శ్రీను, లపంగి భిక్షం, శిలువేరు రమేశ్ పాల్గొన్నారు.

### అభివృద్ధిని ప్రజలకు వివరించాలి

చౌటుప్పల్ : ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సారథ్యంలో చౌటుప్పల్ పట్టణంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని పీఏసీఎస్ చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి సూచించారు. బుధవారం స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మున్సిపాలిటీ యువజన విభాగం సమావేశంలో ఆయన మాట్లాడారు. అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి, నిత్యం మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి కోసం తపించే ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు యువత కృషి చేయాలని కోరారు. ప్రభుత్వ పథకాలను ఇంటింటికీ చేరవేయాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, ఊడుగు మల్లేశంగౌడ్, గుండెబోయిన వెంకటేశం యాదవ్, ఆలె నాగరాజు, తాడూరి పరమేశ్, ఎస్‌కే మున్నా, కానుగు శివకుమార్, సుర్వి బాలరాజు గౌడ్, దుబ్బాక ఆకాశ్‌రెడ్డి, సింగిశెట్టి శివ, అప్పిడి కిరణ్‌రెడ్డి, మలిగే బాలకృష్ణ, గోలి శ్రీను, గునమోని జాని యాదవ్ పాల్గొన్నారు.



మర్రిగూడ : మేటిచందాపురంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



చౌటుప్పల్ : సమావేశంలో మాట్లాడుతున్న పీఏసీఎస్ చైర్మన్ దామోదర్‌రెడ్డి

## ప్రైవేటు స్కూల్ బస్సుల తనిఖీ

చౌటుప్పల్, నవంబర్ 8 : పట్టణంలోని ప్రైవేటు స్కూల్ వాహనాలను బుధవారం రవాణాశాఖ అధికారులు తనిఖీ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న ఏడు స్కూల్ బస్సులను సీజ్ చేశారు. కాలం చెల్లిన బస్సులు, ఫిట్‌నెస్, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా, సరైన అనుభవం లేని డ్రైవర్లు నడిపించే అన్నా మెమోరియల్, గ్రీన్ గ్రోవ్, సక్సెస్ హైస్కూల్, సాన్‌జాన్, కృష్ణవేణి, ట్రీనిటి స్కూల్ బస్సులను సీజ్ చేసినట్లు జిల్లా రవాణాశాఖ అధికారి సురేందర్‌రెడ్డి తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తున్న స్కూల్ బస్సులను సీజ్ చేయడంతో పాటు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.



స్కూల్ బస్సులను తనిఖీ చేస్తున్న రవాణాశాఖ అధికారులు

## ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి : డీఆర్‌డీఏ పీడీ కాళిందిని

మాడ్గులపల్లి, నవంబర్ 8 : ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని డీఆర్‌డీఏ పీడీ కాళిందిని ఆదేశించారు. బుధవారం మండలంలోని చిరుమర్తి, ఆగామోత్కూర్ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె పరిశీలించి మాట్లాడారు. ప్రస్తుతం వాతావరణంలో వస్తున్న మార్పులను దృష్టిలో పెట్టుకొని రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన ధాన్యాన్ని వెంటనే కాంటా వేయాలని సూచించారు. రైతులు కల్లాల్లోనే ధాన్యం ఆరబెట్టి తేమ 17 ఉండేలా చూసి తీసుకురావాలని సూచించారు. ఆమె వెంట ఏపీఎం నిజామొద్దీన్, సీసీ నాగయ్య ఉన్నారు.

## కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలి

- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఇరిగి శ్రీశైలం

మర్రిగూడ, నవంబర్ 8 : ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్దత కల్పించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఇరిగి శ్రీశైలంమాదిగ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల 11న హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించే మాదిగల విశ్వరూప మహాసభ కరపత్రాలు, వాల్‌పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు జిల్లా తిరుమలేశ్ మాదిగ, మండల ఉపాధ్యక్షుడు ముదిగొండ రమేశ్, కార్యదర్శి కురంపల్లి అశోక్, గ్యార గిరి, నర్సింహ, రవి పాల్గొన్నారు.

## నేడు మర్రిగూడ మండల సర్వసభ్య సమావేశం

మర్రిగూడ, నవంబర్ 8 : మండల సర్వసభ్య సమావేశాన్ని గురువారం స్థానిక మండల ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరు కావాలని, అన్ని శాఖల అధికారులు పూర్తి స్థాయి సమాచారంతో రావాలని సూచించారు.